ప్రమాదవశాత్తు లింగమ్మ మృతి



నవతెలంగాణ- బాలానగర్

రాజాపూర్ మండలం గుండ్ల పొట్లపల్లి గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలి, కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ మండల ఉపాధ్యక్షులు శంకరయ్య సతీమణి కుచరకంటి లింగమ్మ (50) ప్రమాదవశాత్తు మంగళవారం ప్రమాదవశాత్తు చెరువు గుంటలో పడి మృతి చెందినట్లు ఎంపీడీవో మచ్చేందర్ తెలిపారు. మంగళవారం ఉపాధి హామీ పనుల్లో భాగంగా ఒండ్రు మట్టి తరలింపు పనుల్లో పాల్గొన్న ఆమె పనులు ముగిశాక కాళ్ల చేతులు కడుక్కోవడానికి ఓ కుంటలోని గుంతలోకి వెళ్ళగా ప్రమాదవశాత్తు ఆ గుంటలో పడిన్నట్లు ఆయన పేర్కొన్నారు. నీటి గుంతలో పడిన కుచరకంటి లింగమ్మను చికిత్స నిమిత్తం జడ్చర్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించినట్లు ఎంపీడీవో పేర్కొన్నారు.ప్రభుత్వాస్పత్రికిలో మృతదేహాన్ని పరిశీలించిన అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీపాద, ఎంపీడీవో మచ్చేందర్ ప్రభుత్వ పరంగా ఆదుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు.మృతురాలు లింగమ్మ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు శంకరయ్య సతీమణి కావడంతో రేపు ఉదయం గుండ్ల పొట్లపల్లి గ్రామంలో నిర్వహించనున్న అంత్యక్రియలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పాల్గొంటారని తెలిసింది.

అనాథ ఆశ్రమంకు నిత్యావసర వస్తువులు, దుప్పట్లు అందజేత

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



మహబూబ్ నగర్ లోని ఏనుగొండ రెడ్ క్రాస్ అనాథ ఆశ్రమం కు వైద్య విద్యార్థి శ్రీయ నిత్యావసర సరుకులు, దుప్పట్లు అందజేసినట్లు చైర్మన్ నటరాజ్ తెలిపారు. మంగళవారం మహబూబ్ నగర్ కు చెందిన జ్యోతిర్మయి - చంద్ర మోహన్ దంపతుల కుమార్తె యంబీబీ ఎస్ ఫైనల్ ఇయర్ చదువుతుంది. విద్యార్థి పుట్టిన రోజు సందర్భంగా రెడ్ క్రాస్ అనాథ ఆశ్రమంకు మూడు బస్తాల బియ్యం, 25కేజీల వంటనూనె, 50కేజీల కంది పప్పు, 60దుప్పట్లు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థిని మాట్లాడుతూ అనాథ ఆశ్రమం కు చెందిన విద్యార్థులకు చేయూత నిస్తామని అన్నారు .ఈ సందర్భంగా దాతల కుటుంబాన్ని రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ అభినందించారు.

25 మంది త్వరలో బీఆర్ఎస్‌లో చేరిక

- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి



నవతెలంగాణ-బాలానగర్

జడ్చర్ల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీకి చుక్కెదురు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీలోకి బీఆర్ఎస్ పార్టీ 25 మంది మాజీ సర్పంచులు. పార్లమెంట్ ఎన్నికలు పురస్కరించుకొని రంగారెడ్డి గూడ గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఆధ్వర్యంలో చేరుతున్నట్లు తెలిపారు. వివిధ గ్రామాల మాజీ సర్పంచులు. రాజేశ్వర్ రెడ్డి గొల్లపల్లి రవి రాథోడ్ నాయక్, బూరుగుపల్లి పెద్ద తండా దీపక్ రాథోడ్ నాయక్ ,మట్టుబండ తండా రాములు నాయక్ ,దేవునిగుట్ట తండా శారదా మరిచేటుతండా మోహన్ నాయక్ లక్ష్మణ్ నాయక్ తండా ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు వారు ప్రకటించారు.

ప్రగతికి ప్రేరణ.. పుస్తకమే

- పాలమూరు యూనివర్సిటీ

అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.నాగం కుమారస్వామి



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్

సమాజ ప్రగతికి తగిన స్ఫూర్తిని నింపి, ప్రేరణ ఇచ్చేది పుస్తకమేనని పాలమూరు యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.నాగం కుమారస్వామి అన్నారు. మంగళవారం ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా స్థానిక లుంబిని పాఠశాలలో ఏర్పాటుచేసిన కవి సమ్మేళన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఆయుధాల కంటే గొప్పది, సమాజ మార్పునకు ప్రముఖపాత్ర పోషించేవి పుస్తకాలేనని ఆయన అభిప్రాయ పడ్డారు. పుస్తకాలు చదివినా తర్వాత ప్రవర్తనా మార్పు సాధ్యమన్నారు. పలు సామాజిక రుగ్మత లను నిర్మూలించే సాధనం పుస్తకమని ఆయన అన్నారు. అనంతరం జరిగిన కవి సమ్మేళన కార్యక్రమాన్ని ప్రముఖ గాయని పద్మావతి నిర్వహించారు. జిల్లాకు చెందిన సుమారు 40 మంది కవులు పుస్తకం యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ తమ కవితలను వినిపించారు.తెలంగాణ సాహితి రాష్ట్ర అధ్యక్షులు వల్లభాపురం జనార్ధన అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆత్మీయ అతిథులుగా లక్ష్మణ్ గౌడ్, తె.సాహితి అధ్యక్ష, కార్యదర్శులు ఖాజా మైనద్దీన్, కొప్పోలు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

వేసవి కరాటే శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- కరాటే శిక్షణ శిబిరం బ్రోచర్ల ఆవిష్కరణ



నవ తెలంగాణ మహబూబ్‌నగర్

వేసవి కరాటే శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శ్రీ హనుమాన్ యోగ, కరాటే అసోసియేషన్ ఫౌండర్ కోటకద్రి. వెంకటేష్ ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీ నుంచి జూన్ 11 వరకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ బేసిక్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న వేసవి కరాటే శిక్షణ శిబిరం బ్రోచర్లను మంగళవారం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే మార్షల్ ఆర్ట్స్ తో మానసికంగా ఎదగవచ్చన్నారు. మంచి ఆరోగ్యం కోసం నిరంతరం వ్యాయామం చేయాలని, కరాటే మార్షల్ ఆర్ట్స్ ప్రాక్టీస్ చేయాలని కోరారు. వేసవి కరాటే శిక్షణ శిబిరం నిర్వహిస్తున్న సీనియర్ మాస్టర్ కోటకదిరే. వెంకటేష్ ను అభినందించారు. కరాటే మాస్టర్ కోటకదిరే వెంకటేష్ మాట్లాడుతూ 45 రోజుల పాటు వేసవి కరాటే శిక్షణ శిబిరం ఉంటుందని, ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి 7.30 గంటల వరకు శిబిరం ఉంటుందని ఆసక్తి గలవారు కరాటే శిక్షణ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శులు సంజీవ్ ముదిరాజ్ ,టిపిసిసి వినోద్ కుమార్, ఓబీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, నాయకులు చంద్రకుమార్ గౌడ్, బెక్కరి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ దేవాలయంలో జనంపల్లి పూజలు

నవతెలంగాణ- బాలానగర్

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం బాలానగర్ మండల పరిధిలోని చెన్నాంగుల గడ్డ తండా మాజీ సర్పంచ్ రవి నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాహనుమాన్ దేవాలయంలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ అభ్యర్థి చెల్లా వంశీధర్ రెడ్డిని గెలిపించుకోవాలని అక్కడున్న కార్యకర్తలకు కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హనుమాన్ జయంతి సందర్భంగా దేవాలయంలో హనుమాన్ దేవాలయాన్ని ప్రతిష్టాప కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి జరిగిందని మళ్లీ పార్లమెంట్ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని ఆయన అక్కడున్న ప్రజలను కోరారు



పదేళ్ల మోడీ పాలనలో పాలమూరు పోతలకు

జాతీయ హోదా ఎందుకు ఇవ్వలే ?

- పాలమూరుపై కేసీఆర్‌ది సమతి ప్రేమ,
- ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తే ... నీ పార్టీ సభ్యత్వాన్ని రద్దు చేస్తావా..
- హరీష్ రావు కు సవాల్ విసిరిన సీఎం రేవంత్ రెడ్డి.
- నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లిలో జన జాతర బహిరంగ సభ, నారాయణపేట జిల్లా మద్దూరు మండలంలో కార్యకర్తల సమావేశం



నవతెలంగాణ- కోస్గి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా కిరణ్ కుమార్ రెడ్డి ఉన్నప్పుడు మీరు మంత్రిగా ఉండి నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని , కృష్ణా వికారాబాద్ రైల్వే లైన్ పనులను అడ్డుకున్నారని డీకే అరుణ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మంగళవారం మద్దూరు మండలంలో నీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ పాలమూరులో శత్రువులు లేరు ప్రత్యర్థులు కూడా లేరని అన్నారు.70 ఏళ్ల తర్వాత పాలమూరు బిడ్డకు అవకాశం వచ్చిందని నాకు అండగా ఉండండి 100 సంవత్సరాల సరిపడా అభివృద్ధి చేసి చూపిస్తానని మాటిచ్చారు.10 ఏళ్ల నుండి మోడీ ప్రధానిగా ఉండి, డీకే అరుణ జాతీయ ఉపాధ్యక్షురాలుగా ఉన్న పాలమూరు ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఎందుకు తీసుకురాలేదు, కృష్ణా వికారాబాద్ రైల్వే లైన్ పనులను చేపట్టలేదని మండిపడ్డారు.2009లో కేసీఆర్ ను ఎంపీగా గెలిపిస్తే పాలమూరు పై సవతి ప్రేమను చూపించారన్నారు. పాలమూరు ఎత్తిపోతల పథకం ఎందుకు పూర్తి చేయలేదని, డిండి ప్రాజెక్టు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టడంలో నిర్లక్ష్యం వ్యవహరించార ని మండిపడ్డారు. వంద రోజుల్లో 6 గ్యారంటీల్లో ఐదు అమలు చేశామని అన్నారు.10 సంవత్సరాల కేసీఆర్ పాలనలో దళితులకు మూడు ఎకరాల భూమి పంచిపెట్టలేదని, లక్ష ఎకరాలకు సాగునీరు అందించలేదని, గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయలేదని, మైనారిటీలకు 12 శాతం, గిరిజన సోదరులకు 12 శాతం, నియోజకవర్గానికి 100 పడకల ఆస్పత్రిలు ఇక్కడ చేపట్టారని కెసిఆర్ పై మండిపడ్డారు.3900 కోట్ల రూపాయల లోటు బడ్జెట్ తో ముఖ్యమంత్రి అయ్యానని కెసిఆర్ చేసిన అప్పులకు నాలుగు నెలల్లో 29 వేల కోట్ల రూపాయల మిత్తి కట్టానని గుర్తు చేశారు. ఆగస్టు 15 లోపల రుణమాఫీ చేస్తే మీ పార్టీ సభ్యత్వాన్ని రద్దు చేసుకుంటావా అని హరీష్ రావుకు సవాలు విసిరారు. బ్యాంకర్లు ఎవరు కూడా రైతులపై ఒత్తిడి తీసుకురావద్దని వడ్డీతో సహా రుణాలను ప్రభుత్వం కట్టి తీరుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి, పోలీసు గృహ కమిటీ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జీ తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

దేశం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలి : మల్లు రవి





బిజినేపల్లి : విధంగా పార్లమెంటు అభ్యర్థి అయిన డాక్టర్ మల్లురవి మాట్లాడుతూ నల్లమల్ల ప్రాంతంలో పుట్టినటువంటి సాధారణ రైతు కుటుంబంలో పుట్టిన మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈ ప్రాంత సమస్యలపై ప్రత్యేక దృష్టి ఉన్నటువంటి వ్యక్తిగా అదేవిధంగా మన ప్రాంత నివాసమైన మనకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను అభివృద్ధి పరిచే విధంగా అత్యధిక నిధులను తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడుపుటకు ఆయన ఆలోచిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం కలిపి 11 గ్యారెంటీలను అమలు చేయాలంటే కాంగ్రెస్‌కు ఓటువేయ్యాలని తెలిపారు. రాష్ట్రం ఈ దేశం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ ఒక్కటే అని అందుకు మీ ఓటును ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి వేసి నన్ను గెలిపించాలని డాక్టర్ మల్లు రవి కోరారు కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి ,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, గద్వాల జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య పాల్గొన్నారు

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

మంత్రి జూపల్లి కృష్ణారావు



నవతెలంగాణ- బిజినేపల్లి

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన జాతర బహిరంగ సభకు అశేష జనసం హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఈ తెలంగాణ రాష్ట్రానికి 70 సంవత్సరాల తర్వాత ఈ ప్రాంత వాసికి ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఇచ్చిన ఈ ప్రాంత ప్రజలకు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రజలకు ప్రత్యేకమైన ధన్యవాదాలు అని ఆయన తెలియజేశారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు 80 వేల పుస్తకాలు చదివి అని చెప్పుకునే వ్యక్తి మాట్లాడే భాష మీద ఆయనకే అవగాహన లేకపోవడం శోచనీయమన్నారు.మేము మాట్లాడితే బాగుండదని మాకు సంస్కారం సభ్యత కలిగిన వ్యక్తులను కాబట్టి అలాంటి భాషలకు పోకుండా రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేసే నాయకులకుగా ఉంటామే తప్ప ఇచ్చిన హామీలను అమలుపరిచే విధంగా ఉంటూ నీ అహంకారానికి నీ కూర్చుని కూలదోసిన మా ముఖ్యమంత్రి అని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు ధనిక రాష్ట్రంగా ఉండేది కానీ మీ ప్రభుత్వంలో అప్పుల రాష్ట్రముగా చేసి అది కేవలం తన కుటుంబ పాలనకు మాత్రమే పరిమితమై రాష్ట్రాన్ని రాష్ట్ర సంపదను మొత్తం దోచుకొని పోయి నేడు అప్పుల రాష్ట్రంగా మిగిల్చారని ఆయన బీఆర్ఎస్ పై మండిపడ్డారు. అదేవిధంగా ఆనాటి కాంగ్రెస్ పాలనలో ప్రాజెక్టులను నిర్మించడం జరిగిందని అది మేము తీసుకొస్తున్నట్లు గత ప్రభుత్వం చెప్పుకొని తన పది సంవత్సరాల కాలాన్ని వెల్లబు కానీ నేడు ఆ ప్రాజెక్టులు అసంపూర్తిగానే మిగిలాయని ఆయన ధ్వజమెత్తారు మొత్తం ఏర్పడిన తర్వాత ఆరు గ్యారెంటీ స్కీములను అమలు చేసి ప్రజలకు ఉచిత బస్సు సౌకర్యం ఉచిత కరెంటు ఆరోగ్యశ్రీ లాంటి స్కీములను మా ప్రభుత్వం అమలు చేస్తుందని మిగతా కొన్ని గ్యారెంటీ స్కీములు మెల్లి ఉన్నాయని అవి ఎన్నికల కోడ్ ఉండడం వల్ల అవి అమలు చేయలేకపోయినామని ఈ ఎన్నికల తర్వాత ప్రతి స్కీమును ప్రజలకు అందిస్తామన్నారు.

25న సీఐటీయూ జిల్లా సదస్సు



నవ తెలంగాణ మహబూబ్ నగర్

పూలే అంబేద్కర్ జయంతుల సందర్భంగా రాజ్యాంగాన్ని రక్షించుకుందాం అనే అంశంపై ఈనెల 25న సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించే జిల్లా సదస్సు కరపత్రాన్ని సామాజిక సంఘాల ఆధ్వర్యంలో విడుదల చేశారు.ఈ సందర్భంగా కేవీపీఎస్ ,టీపీఎస్ కే, డిబిఎస్‌యూ, ఆవాజ్, సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగానికి రద్దు చేయడానికి కుట్రలు చేస్తుంది అన్నారు.ఈ రాజ్యాంగం పనికిరాదు, మనస్మృతే మన రాజ్యాంగం అని బీజేపీ చెందిన ఎంపీలు బహటంగా మాట్లాడుతున్నారు. కావున ఈ ఎన్నికల్లో ప్రజలు బీజేపీ తగిన గుణపాఠం చెప్పాలని వారు అన్నారు. ప్రభుత్వ రంగాన్ని మొత్తం ప్రైవేటుపరం చేస్తుంది అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో దళితులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరిగిపోయాయి అన్నారు. మోడీ బీసీ నేత అని బిజెపి వారు గొప్పగా చెప్పుకుంటున్నారు, కానీ బీసీ కులగన ఎందుకు చేయలేదు దేశ ప్రజలకు చెప్పాలని వారు అన్నారు, కుల మతాల పేరుతో దేశ ప్రజలలో చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందడానికి బీజేపీ తీవ్రంగా ప్రయత్నిస్తుంది, ఇటువంటి వాటిపై దేశ ప్రజలు అప్రమత్తంగా ఉండి బిజెపి తగిన గుణపాఠం చెప్పాలని వారు అన్నారు.కరపత్ర విడుదల చేసిన వారిలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు మాణిక్యం రాజు, టిపిఎస్కే జిల్లా కన్వీనర్ వి కురుమూర్తి, డీబీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు ఆనందు, ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఖయ్యూం, తదితరులు పాల్గొన్నారు.

మోడల్ ఎంసెట్ - నీట్ పరీక్షనీ జయప్రదం చేయండి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

భారత విద్యార్థి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మోడల్ ఎంసెట్ నీట్ పరీక్ష విజయవంతం చేయాలని మోడల్ నీట్ పరీక్షలు జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ కోరారు. మంగళవారం పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ అన్నారు.ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో మోడల్ ఎంసెట్, నీట్ పరీక్ష గత 15సం.. లుగా నిర్వహిస్తున్నాం అని తెలిపారు. ప్రముఖ విద్యా వేత్త చుక్క రామయ్య గారు దీనికి కన్వీనర్ గా వ్యవహరిస్తున్నారు అని అన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో తేది 26,27 రెండు రోజుల పాటు ఆన్లైన్ జయప్రకాష్ నారాయణ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ధర్మపూర్ లో నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడించారు. మోడల్ ఎంసెట్ ఆన్లైన్ లో , మోడల్ నీట్ 29 వ తేదీన ఆఫ్ లైన్ లో నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు. విద్యార్థులకు పోటీ ఈ పరీక్షలు అంటే బయం పోగెట్టేందుకే మరియు జాతీయ స్థాయి పరీక్ష అయినా నీట్ లో అవగాహన కల్పించేందుకు ఎస్ ఎఫ్ ఐ పరీక్ష నిర్వహిస్తుందని తెలిపారు. ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో పరీక్ష పై అవగాహన కల్పించి ప్రధానంగా పేద విద్యార్థులకు ఈ పరీక్షలు పట్ల స్పష్టమైన అవగాహన కలిగి వుండేలా చేయడం కోసం ఎస్ఎఫ్ఐ ప్రయత్నం చేస్తుందని తెలిపారు. కావున దీనిని ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకోగలరని పిలుపునిచ్చారు.మరింత సమాచారం కోసం నెంబర్లు 9948241926, 8143201326. 6303212942, 939277 4867 సంప్రదించాలని వారు కోరారు.

సజావుగా సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-రాజాపూర్

రాజాపూర్ మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ సుశీల రమేష్ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలోని ఏజెండా అంశాలు సంబంధిత శాఖల పై సమీక్ష నిర్వహించారు.ఎంపీపీ సుశీల రమేష్ నాయక్ మాట్లాడుతూ అన్ని రంగాలలో వ్యవసాయ శాఖ పై సమీక్ష, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ పై సమీక్ష, వైద్య ఆరోగ్య శాఖ పై సమీక్ష, ప్రాథమిక విద్యాశాఖ ,రాజీవ్ విద్యా మిషన్ శాఖపై సమీక్ష, పౌర సరఫరాల శాఖపై సమీక్ష, పశుసంవర్ధక శాఖ పై సమీక్ష, మండల మహిళా సమాఖ్య శాఖపై సమీక్ష, గ్రామీణ ఉపాధి హామీ పథకం శాఖపై సమీక్ష, ఉద్యానవన శాఖపై సమీక్ష, సమగ్ర శిశు అభివృద్ధి పథకం శాఖ పై సమీక్ష, విద్యుత్ శాఖ పై, రహదారులు మరియు భవనములు శాఖపై సమీక్ష, పంచాయతీరాజ్ శాఖ పై సమీక్ష, చిన్న నీటిపారుదల ఇరిగేషన్ శాఖ పై సమీక్ష, గ్రామీణ అభివృద్ధి శాఖపై సమీక్ష, నిర్వహించి నివేదికలను స్వీకరించి వివిధ శాఖలలో ఏమైనా లోటు పాట్లు ఉన్నచో సరి చేసుకోవాలని ప్రజలకు ఎటువంటి సమస్యలు రానివ్వకుండా చూసుకోవాలన్నారు. ముఖ్యంగా కరెంట్ విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ మధ్యకాలంలో కరెంటు కోతలు బాగా పెరిగాయని ఆరోపించారు. కరెంటు 24 గంటలు ఉండే విధంగా బాధ్యత తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో జడ్పీటిసి మోహన్ నాయక్,ఎంపీడీవో మచ్చేందర్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల వివిధశాఖల వారి ప్రభుత్వ అధికారులు,స్పెషల్ ఆఫీసర్లు, అధికార యంత్రాంగం పాల్గొన్నారు.

పురాతన దేవాలయాలు అభివృద్ధి చేసుకుందాం: ఎమ్మెల్యే

నవ తెలంగాణ మహబూబ్ నగర్



పాలమూరు పట్టణం లోని పురాతన దేవాలయాలను కలిసికట్టుగా అభివృద్ధి చేసుకుందా మని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా జరిగిన వీర హనుమాన్ విజయ యాత్ర లో ఆయన పాల్గొని ప్రసంగించారు. పాలమూరు పట్టణంలో ఎన్నో అతి పురాతన దేవాలయాలు ఉన్నాయన్నారు. ఇక్కడ పురాతన దేవాలయాలు అభివృద్ధి చేసుకోవడం మన బాధ్యత అని ఆయన చెప్పారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, డికె అరుణ, బాలకిష్టయ్య , ఎన్ పి. వెంకటేష్ వసంతం వెంకటేశం, ఎంఎస్ఆర్ తదితరులు పాల్గొన్నారు.పురాతన దేవాలయాలు అభివృద్ధి చేసుకుందాం తెలిపారు.

కార్పొరేట్ కొమ్ముకాస్తున్న బీజేపీకి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలి

పాలమూరు ఎంపీ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి



మిడ్జిల్ :పేదల సమస్యలను పట్టించుకోకుండా కార్పొరేట్ శక్తుల కొమ్ముకాస్తున్న బీజేపీ కేంద్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్ కార్యకర్తలు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని పాలమూరు ఎంపీ అభ్యర్థి మన్యం శ్రీనివాస్ రెడ్డి, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంవీఎస్ ఫంక్షన్ హాల్లో కోరుకొండ మిడ్జిల్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాండు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మోస మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికలలో బుద్ధి చెప్పాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.దేశంలో గుజరాత్ నాయకుల రాజ్య నడుస్తుందని 12 లక్షల కోట్లు బ్యాంకు రుణాలు ఎగనాం బెట్టిన గుజరాతిలకు భారత దేశంలో ఓట్లు అడిగే నైతికత లేదని విమర్శించారు. తెలంగాణలో 10 నుంచి 12 వరకు బీఆర్ఎస్ ఎంపీలు గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్,నాయకులు బాల్ రెడ్డి,శ్రీనివాసులు,గుప్తా, ఎల్లయ్య యాదవ్,బాలు, జగన్‌గౌడ్, అరుణ్ రెడ్డి, రవీందర్‌రెడ్డి, జంగయ్య, జంగారెడ్డి, నారాయణరెడ్డి, ప్రతాపరెడ్డి, రఫీ,మందభీమ్ రాజ్, బంగారు, లక్ష్మణ్ నాయక్, దేవరాజు పాల్గొన్నారు.

కార్మికుల వేతనాలు కాంట్రాక్టర్ జేబులోకి

-తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సురేష్

బాలానగర్ : బాలానగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు ప్రభుత్వ ఆదేశాలనుసారం జీవో నెంబర్ 60 ప్రకారం 15600 వేతనం అందించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సురేష్ డిమాండ్ చేశారు. మంగళవారం బాలానగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలోని పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషంట్ కేర్ సూపర్వైజర్ విభాగాల కార్మికుల జనరల్ బాడీ సమావేశం జరిగింది. అనంతరం 138వ మేడే ఉత్సవాల గోడపత్రికను ఆవిష్కరించారు. బాలానగర్ సిహెచ్‌సి శానిటరీ భద్రత సంరక్షణ పర్యవేక్షణ నిర్వహణ వెంకటయ్య ఏజెన్సీ కాంట్రాక్టర్ ప్రభుత్వ ఆదేశాలను జీవో నెంబర్ 60 ని విస్మరిస్తూ ఇష్టరాజ్యంగా భారీ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. వెంకటయ్య ఏజెన్సీ అక్రమాలపై ఆగడాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఏఐటీయూసీ నూతన కమిటీ ఎన్నిక

తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) బాలనగర్ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం బ్రాంచ్ అధ్యక్షురాలిగా సి. సుగుణ,ప్రధాన కార్యదర్శిగా వి.గోపాల చారి, గౌరవ అధ్యక్షులుగా పి.రాఘవేందర్, ఉపాధ్యక్షులుగా ఎస్.అంజి, బి.అనిత, సహాయ కార్యదర్శిగా సునీత, కోశాధికారిగా బి.పద్మమ్మ, కమిటీ సభ్యులుగా ప్రమీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది..

భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి

నవతెలంగాణల - అమరచింత

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం అమరచింత మున్సిపాలిటీలో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలను నిర్వహించారు. పట్టణంలోని శ్రీకృష్ణ నగర్ లో వెలసిన ఆంజనేయ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ నిర్వాహకులు హనుమాన్ జయంతిని చేశారు. ఆంజనేయస్వామి విగ్రహానికి జలాభిషేకం, పుష్పాభిషేకం, ఆకు పూజ, మహా పూజలను ఆలయ పూజారి నాగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.



ఘనంగా ఆభరణాల ఊరేగింపు

నవతెలంగాణ - ఆత్మకూరు

నందిమల్ల గ్రామంలో వెలిసిన చింతల మునిరంగ స్వామి ఉత్సవాల సందర్భంగా ఆభరణాలను మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్‌లో భద్రపరిచిన ఆభరణాలను బ్యాంకు నందు పూజలు నిర్వహించి భాజాభజంత్రీలతో ఊరేగింపుగా నందిమల్ల గ్రామానికి తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు దయాకర్ రెడ్డి కుమారుడు కే సిద్ధార్థ రెడ్డి, పీసీసీ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కే నాగరాజు గౌడ్ ,ఆత్మకూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, మాజీ అధ్యక్షులు రహమతుల్లా, జిల్లా నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్ ,నాయకులు బాలకృష్ణారెడ్డి, గాలిపంపు శ్రీనివాసులు, చింతల మునిరంగ స్వామి దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



బీడీ కార్మికుల కూలి రేట్ల చర్చలు విఫలం



నవతెలంగాణ - అమరచింత

బీడీ కార్మికుల కూలీరెట్ల వేతన ఒప్పంద చర్చలు మంగళవారం హైదరాబాదులో బీడీ కార్మిక సంఘాల నాయకులు, బీడీ యాజమాన్యంతో జరిగిన చర్చలు విఫలమైనట్లు బీడీ కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. ఈ చర్చలలో సీఐటీయూ, ఐ ఎఫ్ టీయూ, ఏఐటీయూసీ, ఐ ఎన్ టీ వి సి, టి ఎన్ టీయూసీ సంఘాల నాయకులు, బీడీ యాజమాన్యాలు ఎస్ సుధాకర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సాయిల్ సెట్, బషీర్ సేట్ తదితరులు పాల్గొన్నారు. బీడీ కార్మికులకు అమలు చేస్తున్న ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యువిటీ తప్పనిసరిగా కార్మికులకు అందజేయాలని కార్మిక సంఘాల నాయకులు యజమానులకు తెలియజేసినట్లు తెలిపారు. బీడీ కూలీ రేట్లు గతంలో 1000 బీడీల గాను 207 రూపాయలు ఇస్తున్నారు. వేతన ఒప్పందం గత రెండు సంవత్సరాలు గడిచిపోయిన సందర్భంగా ప్రస్తుతం కూలి రేట్లు పెంచాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ప్రస్తుతం 1000 బీడీలకు 350 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ యాజమాన్లకు కార్మిక సంఘం నాయకులు కోరినట్లు తెలిపారు. బీడీ కూలి రేట్ల ఒప్పందంలో యజమానులతో జరిగిన చర్చలు విఫలం అయినట్లు తెలంగాణ బీడి అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుచ్చన్న, ఆర్ఎన్ రమేష్ లు తెలిపారు. బీడీ కూలి రేట్ల చర్చలు వాయిదా పడడంతో ఈనెల 29న బీడీ కూలి రేట్ల ఒప్పంద చర్చలు మళ్లీ జరుగుతావని తెలిపారు. ఈ చర్చలలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి కే సూర్యం, ఆ సంఘం జిల్లా అధ్యక్షులు సామెల్, ఏఐటియుసి నాయకులు శ్యాంసుందర్, ఐ ఎన్ టీ యూసీ నాయకులు ప్రభుదాస్, దేవరాజ్, టీ ఎన్ టీయూసీ రాష్ట్ర నాయకులు అబ్రహం, పాల్గొన్నారు.

సార్.. వివాహానికి రండి

మదనాపురం : సార్ మా కూతురి వివాహానికి తప్పక రావాలని మదనాపురం మండల కేంద్రానికి చెందిన అందుడు వడ్డే బాలకృష్ణ సోమవారం దేవరకద్ర , నారాయణ పేట మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, రాజేందర్ రెడ్డికి పెళ్లి పత్రికలు అందజేశారు. అసెంబ్లీ ఎన్నికల ముందు మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇంటిని వడ్డే బాలకృష్ణకు బీఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించింది. కుటుంబ పోషణ కోసం ఏనాడూ తలవంచకుండా రైలులో, పలు ఏరియాలో బిక్షాటన చేస్తూ జీవనాన్ని గడిపిన బాలకృష్ణకు ఉండటానికి డబుల్ బెడ్ రూమ్ కేటాయించినందుకు ఆత్మీయ విధానంతో సోమవారం వివాహ పత్రికలు అందించి కూతురు వివాహానికి రావాలని ఆయన కోరారు.

ఘనంగా హనుమాన్ జయంతి



మరికల్ : మండల కేంద్రంలో మంగళవారం బజరంగ్దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి నిర్వహించారు. ముందుగా మరికల్ హనుమాన్ వాడ ఆంజనేయస్వామి దేవాలయం, రాయచూరు రోడ్డు పడమటి అంజనేయ స్వామి దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం శోభయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ కే గోవర్ధన్, రాజేష్, కుమ్మరి రాజు, బజరంగ్దళ్ కార్యవర్గ సభ్యులు గ్రామ పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మల్లురవికి సంపూర్ణ మద్దతు

- రాష్ట్ర కల్లుగీత సహకార సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలరాజు గౌడు

నవతెలంగాణ- కందనూలు

గీతాకార్మికుల జీవన విధానాలు, స్థితిగతులు పూర్తిగా తెలిసిన నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు రాష్ట్ర కల్లుగీత సహకార సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలరాజు గౌడ్ చెప్పారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాటి నుంచి నేటి వరకు అనునిత్యం దళిత, బలహీన వర్గాల పక్షాన పోరాడుతున్న మల్లు రవి ఫ్యామిలీకి తమ మద్దతు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. నిత్యం ప్రజలతో మమేకమవుతూ, గీతా కార్మికుల సమస్యలతో పాటు, దళిత ,గిరిజన, అణగారిన వర్గాల సమస్యలు తన దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరించే వరకు నిష్క్రమించని మల్లు రవికి అన్ని వర్గాల ప్రజలు మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఎన్నో కష్టనష్టాలకు ఓర్చుకొని బ్రతుకు నీడుస్తున్న గీతా కార్మికుల సమస్యలు తనకు తెలుసునని , తాను గెలిచిన వెంటనే ప్రభుత్వంతో మాట్లాడి వారి రక్షణ,సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అపాయింట్మెంట్ తీసుకుని, త్వరలో గీతా కార్మికులను కల్పించే విధంగా చూస్తానన్ని హామీ ఇచ్చారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో గీతా కార్మికుల డిమాండ్లను ప్రధానంగా పొందుపరుస్తున్నట్లు తమకు ఆయన చెప్పినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం గీతా కార్మికుల సమస్యలు పరిష్కరిస్తుందని తమకు విశ్వాసం ఉందని చెప్పారు. చెట్టు పై నుంచి ప్రమాదవశాత్తు జారిపడి మరణిస్తే 10 లక్షలు ఇవ్వాలనీ, వైన్స్ లలో తమ వాటా పెంచాలని కోరారు. వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ ఎల్లికట్ల విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెడతామని మేనిఫెస్టో పెట్టడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రకటన చేయడం హర్షణీయమన్నారు. అంతకుముందు ఎంపీ అభ్యర్థి మల్లురవిని గౌడ సంఘాల నాయకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పకీరయ్య గౌడ్, జిల్లా అధ్యక్షుడు మల్లయ్య గౌడ్, ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పస్తులతో జీవనాన్ని కొనసాగిస్తున్నాం

- నాలుగు నెలల నుంచి అందని జీతాలు
- పారిశుద్ధ్య కార్మికులు



నవతెలంగాణ - పానగల్

పట్టని అధికారులు రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులకు అన్నిరంగాల్లో ఆదుకుంటామన్న కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు నెలలను జీతాలు రాక పస్తులతో జీవనాన్ని కొనసాగిస్తున్నామని పారిశుద్ధ్య కార్మికులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ నిధుల నుంచి వచ్చిన నిధులు బట్టి 9500 గ్రామ పంచాయతీ నుంచి జీతాలు చెల్లిస్తున్నారని, చిన్నచిన్న గ్రామపంచాయతీలకు, 500 జనాభా కలిగిన చిన్న గ్రామపంచాయతీలకు ఎనిమిది నెలల నుంచి జీతాలు ఇవ్వడం లేదని ఆవేదనవ్యక్తం చేశారు. ఆ గ్రామ పంచాయతీలకు సంవత్సరం నుంచి నిధులు లేని ఫలితంగానే చిన్న గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు ఇవ్వడం లేదని, మరో పక్క కాంగ్రెస్ ప్రభుత్వం నెలల నుంచి జీతాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్పెషల్ అధికారుల పాలనలో వచ్చినప్పుడు నుంచి జీతాలు ఇవ్వడం లేదు ఇప్పు డు అప్పుడు జీతాలు చేస్తామని అధికారులు చెబుతున్నారు .తప్ప జీతాలు ఇవ్వడం లేదని పరిస్థితి కార్మికులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు మండలంలో మొత్తం 28 గ్రామపంచాయతీ లో సుమారు 110 మంది పారిశుద్ధ్య కార్మికులు పనిచేస్తున్నారని వివరించారు. అందులో 500 జనాభా కలిగిన చిన్న గ్రామ పంచాయతీ, రాయనిపల్లి, పల్లి, గూడెం, కొత్తపేట, షాగాపూర్ తండా, నిజామాబాద్, మల్లేపల్లి వెంగళయపల్లి, ఆకు నూన్ పల్లి, గ్రామపంచాయతీలకు గత సంవత్సరం నుంచి నిధులు రావడం లేదని, అందుకోసం గ్రామ పంచాయతీ కార్మికులకు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. 18 గ్రామ పంచాయతీలకు నిధులు ఉన్నప్పటికీ కూడా రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ అధికారుల పాలన ఇవ్వడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం నుంచి చెప్పడంతో ఈ గ్రామపంచాయతీ నాలుగు నెలల నుంచి జీతాలు ఇవ్వడం లేదని, నాలుగు నెలల నుంచి జీతాలు రాక కుటుం బమంతా పస్తులతో జీవనాన్ని కొనసాగిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి పెండింగ్ ఉన్న జీతాలను చెల్లించాలని కోరుతున్నారు

మండల అభివృద్ధి అధికారుల వివరణ..

పాన్గల్ మండల అభివృద్ధి అధికారి కోటేశ్వరరావు మాట్లాడుతూ నాలుగు నెలల నుంచి స్పెషల్ అధికారుల వచ్చిన తర్వాత గ్రామపంచాయతీ నిధులు బంద్ చేశారు . గ్రామపంచాయతీలకు నిధులు లేకపోవడంతో వారికి కూడా జీతాలు ఇవ్వలేకపోతున్నాం. ఐదు రోజుల్లో ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావచ్చని పేర్కొన్నారు వచ్చిన ఆదేశాలు ఇంటనే పారిశుద్ధ్య కార్మికులకు గ్రామపంచాయతీ అభివృద్ధికి నిధులు ఖర్చు చేస్తామని పానగల మండల అభివృద్ధి అధికారి కోటేశ్వరరావు వివరించారు.

గ్రామీణ ప్రాంతాల్లోని ఒంటరి మహిళలే టార్గెట్

- 15 రోజుల్లో దొంగలను పట్టుకున్న పెబ్బేర్ పోలీసులు



నవతెలంగాణ - పెబ్బేర్

గ్రామీణ ప్రాంతాల్లోని ఒంటరి మహిళలను టార్గెట్ చేసుకొని మెడలో వేసుకున్న బంగారు గొలుసులు, ఫోన్లను ఎత్తుకెళ్లే దొంగలను పెబ్బేర్ పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం పెబ్బేరు పోలీస్ స్టేషన్లో వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వర్ రావు కొత్తకోట సీఐ రాంబాబుతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మంగళవారం పెబ్బేర్ ఎస్సై తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా బైక్ పై వచ్చిన ఇద్దరు యువకులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని ఆపి చెక్ చేయగా వారి వద్ద బంగారు గొలుసులు లభించాయి. వాటి గురించి ప్రశ్నించగా సమాధానం సరిగా చెప్పకపోవడంతో వారిని పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి విచారించగా మొత్తం 5 మంది (మొండి గాంధీ, ఉడతల కృష్ణమూర్తి, గుడిసె ఆదర్శ్, అక్కల శ్రావణి, డప్పు నాగమణి) కలిసి వివిధ చోట్ల దొంగతనాలు చేస్తుంటామని ఒప్పుకున్నారు. వారి నుంచి మొత్తం రూ. 5 లక్షల విలువైన 7 తులాల బంగారు గొలుసులు, 4 సెల్ ఫోన్లు, ఒక బైక్ ను స్వాధీనం చేసుకున్నారు. మొండి గాంధీ ఒక్కడు ఇంకా దొరకలేదు. ఉగాది పండుగ రోజు పెబ్బేరు మండలం జనంపల్లి గ్రామంలో ఉడతల కృష్ణమూర్తి, మొండి గాంధీ కలిసి బైక్ పై వచ్చి ఓ వృద్ధురాలితో మాటలు కలిపి చోరీ చేశాము అనుకున్నంతలోనే పక్కింటావిడ వచ్చే సరికి అక్కడి నుంచి వెళ్లిపోయి మరుసటి రోజు ముసలావిడ ఇంటి దగ్గరకు వెళ్లి నీళ్ల తెమ్మని అడిగి ఆమె తెచ్చేందుకు లోపలికి వెళ్లగానే ఆమెతోపాటు లోపలికి వెళ్లి 1 1/2 తులం బంగారు గొలుసును కొట్టేశారు. దొంగతనాలు వీళ్లు చేస్తే వాటిని అమ్మే పని మాత్రం శ్రావణి, నాగమణిలు చూసుకునేవారు. వీరు అయిదుగురు కలిసి ఇప్పటి దాకా వనపర్తి జిల్లా వ్యాప్తంగా 7 చోట్ల చోరీలు చేయగా 7 కేసులు నమోదు చేశారు. అనంతరం వారిని రిమాండుకు తరలించారు. ఈ సందర్భంగా దొంగలను పట్టుకోవడంలో కృషి చేసిన ఎస్సై హరిప్రసాద్ రెడ్డి, కానిస్టేబుళ్లు నరసింహ, వెంకట్ రాములు, ఆనంద్ లను డీఎస్పీ వెంకటేశ్వర్ రావు అభినందించారు.



జెండా మోసిన వారిని మరువం

- అధికారం అని పోయిండ్రు.. ఇప్పటికీ గ్యారంటీ లేదు..
- మాజీ ఎమ్మెల్యే అల వెంకటేశ్వర్‌రెడ్డి

మదనాపురం : బీఆర్ఎస్ జెండాను మోసిన ఎవరినీ మరువమంటూ దేవరకద్ర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. మదనాపురం మండలంలోని దంతనూర్ గ్రామ పంక్షన్ హాల్లో సోమవారం జరిగిన మండల స్థాయి సమావేశంలో అయన మాట్లాడారు. పదేండ్ల పాటు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన సంక్షేమ పథకాలను అనుభవిస్తూ...అధికార దాసోహం కలగాలని బావించి కొందరు పార్టీని వీడి నేడు కాంగ్రెస్లో చేరారన్నారు.అలాంటి వారు ఎన్ని తారతమ్యాలతో బిఆర్ఎస్ లోకి వస్తామన్నా పార్టీలోకి చేర్చుకునేది లేదని వివరించారు.అనుభవం ఉన్న నాయకులు అని ప్రజలు భావించారు కానీ.. పార్టీలు మారుతూ ప్రజలను మభ్యపెట్టే అహంకార పూరిత నాయకులు అని ఎవరూ అనుకోలేదన్నారు.అలాంటి నాయకులు ఎన్నికల ముందు ఎలా ప్రవర్తించారో ప్రజలు కనువిప్పు చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో వారు ఉంటే ప్రమాదమే అని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీలో ఏండ్లుగా జెండాను మోసి బలోపేతం కోసం చెమటోడ్చిన కొందరు నాయకులకు, యువ నాయకులకు మర్యాదలు లేకనే కొందరి స్వార్థ బుద్ధి



నచ్చక గులాబీ పార్టీలోకి వచ్చారని గుర్తు చేశారు.పార్టీని ముందుకు నడిపి ఎన్నో బాధలు పడ్డ వారికే కాంగ్రెస్లో గుర్తింపులు లేవన్నారు.కేవలం తమ నాయకుడి మన్ననలు పొందాలని కొందరు పూటకు పార్టీలు మారుతు కాంగ్రెస్ పార్టీలో కూడా అలవాట్లు మొదలు పెట్టారన్నారు.బిఆర్ఎస్ నుండి పోయిన నాయకులు కూడా ఎక్కువ రోజులు ఆ పార్టీలో ఇమడలేరని మళ్ళీ పాత పద్ధతి వస్తుందని అలాంటప్పుడు వారికి ఎలాంటి గుర్తింపులు ఉండవని పార్టీలో చేర్చుకునే ప్రసక్తే లేదని విమర్శించారు. ప్రస్తుతం అసలైన కార్యకర్తలు,నాయకులు గట్టిగా ఉన్నారని వారు పార్టీని బలోపేతం చేస్తూ ఎంపి అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని కోరారు.అందరికి కేసీఆర్ చేసిన తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఎలా అందాయో వివరించి ఓటును అడగాలని సూచించారు.420 గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేడు ఆరు గ్యారంటీలను కూడా అమలు పరచలేదని,నేటికీ పథకాలు అమలు కాలేదని ఎంతో మంది కాంగ్రెస్ ప్రభుత్వంపై విసిగిపోయే విధానాన్ని వివరించాలని కోరారు.ప్రతి కార్యకర్తకు వెన్నుదన్నుగా ఉంటూ అహర్నిశలు కృషి చేస్తానన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక..





నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని గోపన్ పేట,బొసింగ్ తాండ గ్రామాల ఎంపీటీసీ శారద మంగళవారం బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎంపీపీ జన్ను పద్మావతమ్మ భర్త మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ ఆమెకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వెంకట్ నారాయణ మాట్లాడారు. సంక్షేమ అబివృద్ధి కేవలం కాంగ్రెస్ ద్వారానే సాధ్యం అని భావించిన ఎంపీటీసీ శారద అందరి సమక్షంలో కండువా కప్పుకోవడం సంతోషంగా ఉందన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజా నేత, దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జీఎంఆర్ అందరికీ అండదండగా నిలుస్తారని వివరించారు. అదేవిదంగా కాంగ్రెస్ శ్రేణులంతా మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డిని గెలిపించేందుకు ముమ్మర ప్రచారాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జగదీష్,ఎంపిటిసిల సంఘం మండల అధ్యక్షులు కురుమన్న,జిల్లా రైతు బంధు మాజీ సభ్యులు కారెడ్డి రవీందర్ రెడ్డి,మండల రైతు బంధు మాజీ అధ్యక్షులు బక్షి హనుమాన్ రావ్,మాజీ సర్పంచ్ గోపన్ పేట వెంకటేష్,గ్రామ అధ్యక్షులు బషీర్, ఉప సర్పంచ్ నరసింహ చారి,సీనియర్ నాయకులు నెల్విడి విజయ్,నాయకులు రాములు గౌడ్ ,శివ రాములు,బాబు నాయక్, కిషన్ నాయక్,మన్యం నాయక్, గుంధ్యా నాయక్ పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఆత్మకూరు మండల పరిధిలోని బాలకిష్టపురం గ్రామానికి చెందిన వివిధ పార్టీ నాయకులు సోమవారం రాత్రి మక్తల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు. చేరిన వారిలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు తాజా మాజీ సర్పంచ్ తుకారాం నాయక్, ఉపసర్పంచ్ రాజా ,వార్డ్ మెంబర్ రాము నాయక్, రామన్ పాడు మాసన్న ,కుమ్మరి నాగన్న ,కాజా పాషా, డాక్య నాయక్ ,వెంకటన్న, టాకీ అంజనేయులు, చిన్న పెంటన్న, రామ్ సింగ్ ,దాదాపు 20 మంది గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమం లో పీసీసీ అధికార ప్రతినిధి కే నాగరాజు గౌడ్, ఆత్మకూరు మండల అధ్యక్షులు పరమేష్, మాజీ అధ్యక్షులు రహమతుల్లా, ఆత్మకూరు మైనార్టీ అధ్యక్షులు రఫిక్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో మంగళవారం మధ్యాహ్నం పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ వల్లభ్ దాస్ గంగాధర్ గౌడ్, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశానుసారం రాష్ట్ర కల్లుగీత చైర్మన్ కే నాగరాజు గౌడు గారి సమక్షంలో గంగాధర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గంగాధర్ గౌడ్ కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు . ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు మండల అధ్యక్షులు పరమేశ్ ,పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు ,మాజీ అధ్యక్షులు రహమతుల్లా, నాయకులు రామలక్ష్మారెడ్డి, అమరచింత మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, నాయకులు నాగేష్,అశోక్, జూరాల మధు ,ఈర్లదిన్నె శ్రీనివాసులు, మెకానిక్ షబ్బీర్, గణేష్ ,తదితరులు పాల్గొన్నారు.





నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
బుధవారం ఏప్రిల్ 24, 2024 www.navatelangana.com

ధ్వజస్తంభ ప్రతిష్ట పూజలో మాజీ ఎమ్మెల్యే మర్రి

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలంలోని గౌరారం తండాలో కొత్తగా నిర్మించిన దేవాలయంలో మంగళవారం ఆంజనేయస్వామి విగ్రహం, ధ్వజస్తంభ ప్రతిష్టల పూజా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి దేవాలయ నిర్మాణం కోసం గత ప్రభుత్వం ద్వారా పది లక్షలు, తన సొంత డబ్బులు. మూడు లక్షలు రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. గ్రామంలోని ప్రజలందరూ ఈ దేవాలయంలో ప్రతిరోజు స్వామి వారికి నిత్య పూజలు చేయాలని కోరారు. అనంతరం మర్రి జనార్ధన్ రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.



అంగన్వాడీల ద్వారా చిన్నారులకు నాణ్యమైన విద్య

- ఐసీడీఎస్ సూపర్వైజర్ కే.పద్మ

నవతెలంగాణ-తెలకపల్లి

అంగన్వాడీ కేంద్రాల ద్వారా 3 సంవత్సరాల నుంచి 6 సంవత్సరాల చిన్నారులకు ఆటపాటల ద్వారా నాణ్యమైన విద్య అందించబడుతుందని ఐసీడీఎస్ సూపర్వైజర్ కే.పద్మా అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్‌లో ప్రీస్కూల్ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్లలో చిన్నారులకు ప్రతిరోజు పౌష్టికాహారం అందించడంతోపాటు మంచి అలవాట్లు, ఆటపాటలు, ఆంగ్ల బోధన, పూర్వ గణితం, కథలు, తెలుగు వర్ణమాల, నేను నా పరిసరాలు వంటివి ప్రతిరోజు నేర్పిస్తున్నామన్నారు. 3 నుంచి 4 ఏండ్ల చిన్నారులను ఎల్‌కేజీగా, 4 నుండి 5 ఏండ్లలోపు చిన్నారులను యూకేజీగా విభజించి విద్యను అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అన్ని సౌకర్యాలు ద్వారా విద్యార్థులకు మంచి ప్రవర్తన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు క్రమం తప్పకుండా తమ చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని సూచించారు. వివిధ ప్రయోగాల ద్వారా విద్యార్థులకు పాఠ్యాంశాల బోధనలను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అక్సరి, చిన్నారుల తల్లిదండ్రులు చిన్నారులు పాల్గొన్నారు.

కౌంటింగ్ కేంద్రం పరిశీలన

నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు గల 7 నియోజకవర్గాల స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలను వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, అదనపు కలెక్టర్లతో కలిసి నాగర్‌కర్నూల్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్లు మార్కెట్ యార్డ్ ఆవరణతో పాటు, కౌంటింగ్ సెంటర్‌కు సంబంధించి బందోబస్తు, స్ట్రాంగ్‌రూమ్, హాల్‌ను నిశితంగా పరిశీలించారు. ఈవీఎం స్ట్రాంగ్ రూమ్, ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారని అడిగి తెలుసుకొన్నారు. ఈ కేంద్రం అన్ని రకాలుగా సౌకర్యవంతంగా ఉండేలా దీనిని పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు నియాజకవర్గాలకు కౌంటింగ్ సెంటర్ సంబంధించి కేంద్రంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ



నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్, వనపర్తి, గద్వాల, అల్లంపూర్ నియోజకవర్గాల నుండి వచ్చే పోలింగ్ మెటీరియల్ స్వీకరణకు రిసెప్షన్ కేంద్రం ఏర్పాటు, పోలింగ్ మెటీరియల్, పోలింగ్ బాక్సులు భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూములను పరిశీలించి, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు.

కౌంటింగ్ నిర్వహణకు విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బందికి కౌంటింగ్ ఏజెంట్లకు ప్రవేశం, బారికేడింగ్, కౌంటింగ్ వచ్చు సిబ్బందికి, ప్రజాప్రతినిధుల కు, కౌంటింగ్ ఏజెంట్లకు సంబంధించిన వాహనాల నిలుపు టకు పార్కింగ్ స్థలం, ఏర్పాట్లపై చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రాంగణంలో చేపట్టాల్సిన ఏర్పాట్ల పై ఆవరణను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. నియోజకవర్గాల వారీగా గదుల కేటా యింపు, ఆయా నియోజకవర్గాల నుంచి వచ్చే ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లు భద్రపరిచే స్ట్రాంగ్ రూములు, అక్కడ నుంచి కౌంటింగ్ కేంద్రాలకు వెళ్ళే రూట్ మ్యాప్, భద్రత తదితర అంశాలను దృష్టిలో పెట్టుకొని తగు ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్లు, సంచిత్ గంగ్వార్, నగేష్, ఎన్నికల సిబ్బంది, తదితరులు ఉన్నారు.

వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-కందనూలు

వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని వికలాంగుల పరిరక్షణ సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే కూచుకుల రాజేశ్వర్ రెడ్డిని కలిశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి వికలాంగుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ సమస్యలను ప్రతి నెల, మూడు నెలలకు అధికారుల సమావేశ నిర్వహించి మీ సమస్యలను స్వయంగా పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే ఎమ్మెల్సీ కూచుకుల దామోదర్ రెడ్డి వారి సమస్యలను వివరంగా విని సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు నారందాస్, శ్రీశైలం, కార్యదర్శి ముల్గర పరశురాములు, కోశాధికారి వడ్డేమాన్ రాజు, బిజినాపల్లి మండలం నుంచి మంగనూరు కృష్ణాజీ, తాడూరు మండలం నుంచి సైదులు, మేఘనాథ్, పెద్దూరు తిరుపతిరెడ్డి, చెర్ల ఇటిక్యాల బురాన్, నాగర్‌కర్నూల్ నుంచి లక్ష్మణ్, తెలకపల్లి మండలం నుంచి వెంకట్, ఆమీన్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం మీటింగ్‌కు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



నవతెలంగాణ-తిమ్మాజీపేట

బిజినపల్లి మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి జనజాతర బహిరంగ సభకు మండలానికి చెందిన కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి మద్దతుగా సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన జనజాతర బహిరంగ సభలో పాల్గొన్నారు. తిమ్మాజీపేటతో పాటు మండల పరిధిలో ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు తమ తమ గ్రామాలలోని వాహనాల ద్వారా తరలి వెళ్లారు. పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు ఆయా గ్రామాల కార్యకర్తలు జన జాతర సభకు తరలి వెళ్లిన వారిలో ఉన్నారు.

పెద్దకొత్తపల్లి : మండలం పరిధిలోని పెద్దకొత్తపల్లి మండల కేంద్రం నుంచి మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, మాజీ సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, చంద్రకల్ గ్రామం నుండి మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు, ఎదురపల్లి కాశన్న, సాతాపూర్ గ్రామం నుండి శివరావు, గంట్రావుపల్లి గ్రామం నుండి మాజీ సర్పంచ్ పగడాల చిన్నయ్య, మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు లక్ష్మణరావు ఆధ్వర్యంలో వెన్నచర్ల గ్రామం నుండి ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ యువసేన ఆధ్వర్యంలో అదేవిధంగా పలు గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం భారీ ఎత్తున నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లురవి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అదేవిధంగా బిజినపల్లి మండల కేంద్రంలో జరిగే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు బయలుదేరారు.



ఐదో రోజు 10 నామినేషన్లు

- జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్

నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ లోక్‌సభ 2024, నామినేషన్ల ప్రక్రియలో భాగంగా మంగళవారం పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి ఐదో రోజు (10) నామినేషన్లు దాఖలు అయ్యాయని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్, తెలిపారు. 1) స్వతంత్ర అభ్యర్థిగా గాలిముడి గీత ఒక సెట్టు నామినేషన్ పత్రాలు, 2) స్వతంత్ర అభ్యర్థిగా పిల్లేల శ్రీకాంత్ ఒక సెట్టు నామినేషన్ పత్రాలు 3) ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మల్లు రవి మూడవ సెట్టు నామినేషన్ పత్రాలు, 4) స్వతంత్ర అభ్యర్థిగా నేడిగొండ కృష్ణయ్య రెండు సెట్టు నామినేషన్ పత్రాలు 5) స్వతంత్ర అభ్యర్థిగా పాలాది నాగరాజ్ ఒక సెట్టు నామినేషన్ పత్రాలు, 6) అలయన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ (ఆదార్ పార్టీ) అభ్యర్థి అంబోజు రవి తరుపున దయాకర్, రెండవ సెట్టు నామినేషన్ పత్రాలు 7) స్వతంత్ర అభ్యర్థిగా కర్నె శిరీష (అలియాస్ బర్రెలక్క) ఒక సెట్టు నామినేషన్ పత్రాలు, 8) స్వతంత్ర అభ్యర్థిగా లంద బిక్షపతి ఒక సెట్టు నామినేషన్ పత్రాలు, 9) చిరుతైగల్ కచ్చి పార్టీ అభ్యర్థిగా భారతి దాసరి ఒక సెట్టు నామినేషన్ పత్రాలు, దాఖలు చేశారని వివరించారు. నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గ స్థానానికి ఇప్పటివరకు మొత్తం 19 నామినేషన్లు దాఖలు అయ్యాయని రిటర్నింగ్ అధికారి కలెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని ముష్టిపల్లి గ్రామానికి చెందినగండు పెద్ద నర్సయ్య అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. విషయం తెలిసిన తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చింతలపల్లి జగదీశ్వర్ రావు వెంటనే స్పందించి మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ముష్టిపల్లి మాజీ సర్పంచ్ నాగమ్మ మృతుని కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేయవలసిందిగా తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు మృతుని కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని మాజీ సర్పంచ్ అందజేశారు. కుటుంబ సభ్యులు చింతలపల్లి జయశాలి ఆకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజు తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు ఉన్నారు.

చిరు వ్యాపారుల దుకాణాలు దగ్ధం

- 17 లక్షల పైగా నష్టం
- ఘటన స్థలాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే మర్రి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్పీలు
- బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్/కందనూలు

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందర, ప్రధాన రోడ్డు పక్కన సోమవారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో చిరు వ్యాపారుల (ఫుట్‌పాత్)దుకాణాలు పూర్తిగా కాలిపోయాయి. వివరాల్లోకి వెళితే, నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీపురం చౌరస్తాలో చిరు వ్యాపారుల దుకాణాలపైన ఉన్న హై లెవెల్ కరెంటు తీగలు గాలికి తగులుకొని, మంటలు చెలరేగి 2, 3, 4, 5, 6, 7 నెంబర్ల షాపులకు షార్ట్ సర్క్యూట్ వలన అగ్ని ప్రమాదం జరిగినట్లు అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో లక్షల విలువైన వస్తు సామాగ్రి ఖాళీ బూడిదయింది. అంతకుముందు మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌లు సంఘటన స్థలాన్ని పరిశీలించి, ప్రమాదం జరిగిన తీరును తెలుసుకున్నారు. సర్వం కోల్పోయిన బాధితులను వారు విడివిడిగా పరామర్శించారు. మర్రి, ఆర్ఎస్పీలు మాట్లాడుతూ అగ్ని ప్రమాదం జరగడం చాలా బాధాకరమని, పొట్టకూటి కోసం రోడ్డుపై చిరు వ్యాపారంతో జీవనం గడిపు వారికి, అర్ధరాత్రి అగ్ని ప్రమాద రూపంలో లక్షల నష్టం జరిగి సర్వం కోల్పోయిన బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కలెక్టర్‌కు, మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ చేసి కోరారు. బాధితులకు భరోసా కల్పిస్తూ ప్రభుత్వం నుండి నష్టపరిహారం చెల్లించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తక్షణమే అధికారులు నష్టపరిహారం అంచనా వేసి ప్రభుత్వానికి పంపాల్సిందిగా కోరుతూ డిమాండ్ చేశారు. షాప్ నెం.2 దర్శనం బాలకృష్ణ నష్టం రూ.లక్షా 50వేలు, షాప్ నెం.3 తన్నీరు మురళి నష్టం రూ.5లక్షల 50 వేలు, షాప్ నెం.4 టంకరి ప్రేమ్ కుమార్ నష్టం రూ.4లక్షలు, షాప్ నెం.5 ఎండి.ఖాజ నష్టం రూ.4లక్షలు, షాప్ నెం.6 ఎండి.సలావుద్దీన్ నష్టం రూ.60వేలు, షాప్ నెం.7 ఎండి.జావేద్ నష్టం రూ.లక్షా 50వేలు నష్టం జరిగిందని వారు తెలిపారు. అలాగే ప్రమాద సంఘటన స్థలాన్ని సీపీఐ జిల్లా బృందం సందర్శించి ఫుట్‌పాత్ వ్యాపారస్తులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం.బాల నరసింహ మాట్లాడుతూ ఫుట్‌పాత్ వ్యాపారస్తులకు సంబంధించిన డబ్బాలు అందులో ఉన్న సామాగ్రి మొత్తం అగ్ని ప్రమాదానికి కాలిపోయినందున బాధితులకు ఒక్కొక్కరికి రూ.10లక్షల వరకు నష్టం వాటిల్లిందని అత్యంత నిరుపేదలైన ఈ చిరు వ్యాపారస్తులు వారు తిరిగి మళ్లీ వ్యాపారాలు చేసుకోవాలంటే వాళ్లకు ప్రభుత్వం నష్టపరిహారం రూ.10లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్.ఆనంద్ జి, జిల్లా కార్యవర్గ సభ్యులు టి.నరసింహ, జిల్లా కౌన్సిల్ సభ్యులు పి.కృష్ణాజి, మండల కార్యదర్శి మర్యాద వెంకటయ్య, టౌన్ సహకార్యదర్శి కొత్ర శేఖర్, తన్నీరు మల్లయ్య పాల్గొన్నారు.



పలువురి మన్ననలు పొందుతున్న ఆర్టీసీ కంట్రోలర్

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి



మండల కేంద్రంలో ఆర్టీసీ కంట్రోలర్‌గా పనిచేస్తున్న నిరంజన్ బస్సుల్లో మర్చిపోయిన వస్తువులను, డబ్బులను నిజాయితీగా వారికి అందజేస్తూ నిజాయితీని చాటుకుంటూ ప్రయాణికుల, పలువురి మనలను పొందుతున్నాడు. సోమవారం మండల కేంద్రానికి చెందిన బాల మల్లయ్య అనే వ్యక్తి తన బ్యాగును వస్తువులను మర్చిపోయి ఇంటికి వెళ్లి మళ్లీ వచ్చి చెప్పగా వెంబడే కొల్లాపూర్ డిపోకు ఫోను చేసి వస్తువులను తెప్పించి అందజేశారు. అలాగే కోడేరు మండలానికి చెందిన శివలీల అనే విద్యార్థిని బ్యాగులో ఒరిజినల్ సర్టిఫికెట్లను ట్రూ కాపీలను మర్చిపోగా విషయం తెలిపిన వెంబడే డిపోకు ఫోన్ చేసి వస్తుందని తెప్పించి మంగళవారం అందజేశారు. గతంలో కొల్లాపూర్ మండలం యన్మన్ బెట్ల గ్రామానికి చెందిన శాంతమ్మనే మహిళా హైదరాబాద్ నుంచి కొల్లాపూర్‌కు వెళుండగా మార్గమధ్యంలోని నాగర్‌కర్నూల్ బస్టాండ్‌లో మూత్ర విసర్జనకు వెళ్లగా ఆర్టీసీ బస్సు వెళ్లిపోగా అక్కడి కంట్రోలర్ ఫోన్ చేసి బస్సు నెంబర్ చెప్పగా బస్సులో ఉన్న ఆమె బ్యాగును భద్రంగా తీసి పెట్టి శాంతమ్మకు రాగులో ఉన్న రూ.25వేలను, చీరలను తగిత వస్తువులను అప్పజెప్పారు. అందుకుగాను ప్రయాణికులు గ్రామస్తులు కంట్రోలర్ నిరంజన్‌ను అభినందిస్తున్నారు.

పెళ్లి వేడుకల్లో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు



నవతెలంగాణ - ఉప్పునుంతల

మండల పరిధిలోని మర్రిపల్లిలోని సోనమోని రేణమ్మ వెంకటయ్య కుమార్తె అఖిల పెళ్లి వేడుకల్లో మంగళవారం కోడలు శుభకార్యానికి హాజరైన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతల ఆంజనేయులు, దేశ నాయక్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధన్ సైదులు, ఉప్పునుంతల డీవైఎఫ్ఐ కిరణ్, ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆర్టీసీ నాయకులు వెంకటయ్య, సీఐటీయూ జిల్లా నాయకులు అశోక్, ఆంజనేయులు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్, 5వ జిల్లా అధ్యక్షురాలు నిర్మల, చారకొండ సీఐటీయూ నాయకులు బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-కల్వకుర్తి

పట్టణంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. ఆయన వెంట జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్, మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, స్థానిక నాయకులు జమ్ముల శ్రీకాంత్, భాస్కర్ రెడ్డి, నాని యాదవ్, తదితరులు ఉన్నారు.

ఊరుకొండ : మండల కేంద్రంలో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. హనుమాన్ జయంతి వేడుకలు పురస్కరించుకొని మండల పరిధిలోని ఊరుకొండ పేట శ్రీపబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయం ఆధ్వర్యంలో ఊరుకొండ పేట ప్రధాన అర్చకుల ఇంటి నుండి స్వామివారి చిత్రపటాన్ని తీసుకుని గ్రామంలోని పురవీధుల గుండా శోభయాత్ర నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఉత్సవ కమిటీ సభ్యులు మనోహర్ రెడ్డి, నర్సిరెడ్డి, బొందయ్య గౌడ్, అషు, రవీందర్ గౌడ్, రమేష్ నాయక్, శ్రీనివాసులు, రవి, నాగోజీ, ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి, సిబ్బంది, అర్చకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ప్రపంచ పుస్తక దినోత్సవం

నవతెలంగాణ-పెంట్లవెల్లి



మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రపంచ పుస్తక దినోత్సవం నిర్వహించారు. వాసవి క్లబ్, వనిత క్లబ్ వారు దేశ నాయకులకు సంబంధించిన పుస్తకాలను వనిత క్లబ్ కొల్లాపూర్ అధ్యక్షులు శ్రీదేవి, పెంట్లవెల్లి మండల అధ్యక్షులు మంజుల, కవిత, లక్ష్మి, సభ్యు లు విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. అనంతరం పాఠశాలలో పీటీఏ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులను అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అల్వాల్ అర్జున్ గౌడ్ పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్‌లు మాదిగలకు అన్యాయం చేశాయి

- తెలంగాణ దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు

పెద్దకొత్తపల్లి : బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు మాదిగలకు పార్లమెంట్ స్థానాలను కేటాయించడంలో అన్యాయం చేశాయని, అంతేకాక మాదిగల అణచివేతకు వరిగట్టాయని తెలంగాణ దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్మూరి రాములు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ దండోరా వ్యవస్థాపకులు మీసాల రాముడు ఆదేశాల మేరకు తెలంగాణ దండోరా ఆధ్వర్యం లో నిరసన చేపట్టారు. కార్యక్రమంలో తెలంగాణ దండోరా రాష్ట్ర ఉప అధ్యక్షుడు మంతటి గోపి మాదిగ, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి దర్శనాల సాయి కుమార్ మాదిగ, తెలంగాణ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షకుడు ఎల్లపాగా జాన్ మాదిగ, తెలంగాణా దండోరా కొల్లాపూర్ ఇంచార్జ్ కడ్తాలా విజయ కుమార్, మండల నాయకులు కల్మూరి రాంచరందర్ పాల్గొన్నారు.



మనస్థాపంతో ఉరేసుకుని మహిళా మృతి

- కేసు నమోదు

నవతెలంగాణ- తెలకపల్లి



మనస్థాపంతో మహిళా మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానిక హెడ్ కానిస్టేబుల్ పరుశరాములు అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గట్టు రాయిపాకుల గ్రామానికి చెందిన గడ్డికోపుల పార్వతమ్మ(42) ఇటీవల తన మరిది, పక్కింటి లక్ష్మీ అనే మహిళ అనువారు పార్వతమ్మతో తరచూ గొడవ పడుతుండడంతో మనస్థాపానికి గురైన పార్వతమ్మ ఈనెల 22న తన ఇంటి ముందున్న చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందినట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు. మృతురాలి తల్లి పుట్ట బక్కమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ పరుశరాములు మంగళవారం తెలిపారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు..

- విద్యతోనే అన్నిరంగాల్లో అభివృద్ధి సాధ్యం
- కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు వంగ సంతోష్ రెడ్డి



నవతెలంగాణ - ఊరుకొండ

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని.. విద్యతోనే సమ సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు వంగ సంతోష్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమాన్ జయంతి శుభ సందర్భంగా ఊరుకొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో నూతనంగా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసేందుకు గాను అంబేద్కర్ యువజన సంఘం, గ్రామ యువకుల కోరిక మేరకు తన వంతు సహాయ సహకారాలు అందించాలనే సదుద్దేశంతో 25వేల ఆర్థిక సాయం అందజేసినట్లు సంతోష్ రెడ్డి తెలిపారు. ఊరుకొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న గ్రంథాలయాన్ని ఊరుకొండ మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, యువతియువకులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంఠం విజయుడు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ఎండి.అరిఫ్, మాజీ ఉపసర్పంచ్ యాదయ్య, సీనియర్ నాయకులు రాములు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ప్రభు తేజ, భాస్కర్, అరుణ్, అభివర్మ, శేఖర్, గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్‌కు ముశ్రీఫా ఉపాధ్యాయుడు



కోస్గి : జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఏటా జాతీయ విద్యా పరిశోధనా , శిక్షణా సంస్థ ఎన్‌సీఈఆర్‌టీ సహకారంతో నిర్వహించే రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్ కు మండలంలోని ముశ్రీఫా గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వార్ల మల్లేశం సమర్పించిన పరిశోధనా పత్రాలు ఎంపికయ్యాయి. ఈ మేరకు.. రాష్ట్ర ఉపాధ్యాయ శిక్షణ ,పరిశోధన సంస్థ డైరెక్టర్ ద్వారా ఉత్తర్వులు వెలువడినట్లు మల్లేశం తెలిపారు. ఈ సెమినార్లో విద్యార్థి దశ నుంచే పర్యావరణ అవగాహన పెంపొందించడం.. అనే ఉప అంశంపై మల్లేశం సమర్పించిన పత్రాలు ఎంపికయ్యాయి. ఈ నెల 25న రాష్ట్ర విద్యా పరిశోధనా ,శిక్షణ సంస్థ ఎస్‌సీఈఆర్‌టీ హైద్రాబాద్ వారు నిర్వహించే కార్యక్రమంలో సెమినార్ పేపర్ల ప్రజెంటేషన్ చేయవలసి ఉంటుందని తెలిపారు. తమ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు సెమినార్‌కు ఎంపిక కావడం పట్ల ముశ్రీఫా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

గురుకులకు దండు ప్రాథమిక పాఠశాల విద్యార్థిని ఎంపిక



మక్తల్ : గురుకులాల్లో ఐదవ తరగతి ప్రవేశానికి నిర్వహించిన ప్రవేశ పరీక్షలు ప్రతిభను కనబరిచి బిసి గురుకుల (బాలికల) నర్వ కు ఎంపికైన దండు ప్రాథమిక పాఠశాల విద్యార్థిని జీ.అభిసారికను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలి పటేల్ శ్రీనివాసరెడ్డి, ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ అనిత, పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపా ధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "భేటీ పడవో - భేటీ బచావో" అన్నారు. అమ్మాయిలు ప్రతి రంగంలో ప్రతిభను కనబరుస్తూ ఘనమైన విజయాలను సాధిస్తున్నారని, దయచేసి తల్లిదండ్రులు వాళ్లను చదువుకు దూరం చేయరాదని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జీ. వెంకట్రామరెడ్డి
- ఎంపీడీఓకు వినతి



ఊట్కూర్ : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జీ. వెంకట్రామరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని పెద్దజట్రం, లక్ష్మీ పల్లి, నిల్ గుర్తి , పగడిమారి , తిప్రస్‌పల్లి , బిజ్వర్ తదితర గ్రామాలలో ఉపాధి పని ప్రదేశాలను సందర్శించి కూలీలతో పలు విషయా లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల తీరు అస్తవ్యస్తంగా ఉందన్నారు. ఉపాధి కూలీలకు పని చేసిన తర్వాత సకాలంలో డబ్బులు అందడం లేదని ఆరోపించారు. 8 రోజులలో చేసిన పని వేతనం చెల్లించవలసి ఉండగా సంవత్సరం అవుతున్న వేతనం అందడం లేదన్నారు. ఉపాధి పని ప్రదేశాల వద్ద కూలీలకు నీడ కోసం టెంట్ సౌకర్యం, తాగునీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు . ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తగిన చికిత్స నిమిత్తం వైద్యులను నియమించాలన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఉపాధి కూలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ. వెంకట్రామరెడ్డి ఆధ్వర్యంలో ఊట్కూర్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ నారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శంకర్ , సామాజిక కార్యకర్త నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల చెంత.. మరికల్ సంత

- ఇబ్బందుల్లో అమ్మకం, కొనుగోలుదారులు
- రూ.10లక్షలు మంజూరైన ప్లాట్‌ఫాంకు నోచుకోని వైనం



మరికల్ : మరికల్ మండలకేంద్రంలో ప్రతి సోమవారం వారాంతపు కూరగాయల సంత జరుగుతుంది. ఈ సంతను ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో నిర్వహిస్తున్నారు. ఈ ప్రదేశంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో మార్కెట్ కోసం రూ. 18 లక్షలు మంజూరు కావడంతో అప్ప టి నీటిపారుదల శాఖ మంత్రి శంకుస్థాపన చేశారు. నాలుగు సంవత్సరాల కిందట కోర్టు పరిధిలో ఉన్న స్థలం వదిలేసి శంకుస్థాపన నిర్వహించారు. మిగిలిన స్థలంలో నిర్మాణాన్ని చేపట్టా కుండా నాలుగు సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటికీ కూడా అక్కడ ఎలాంటి నిర్మాణాన్ని చేపట్టలేదని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంతలో ఇప్పటికీ వ్యాపారస్తులు భూమిపై సంచులుపరుచుకొని కూరగాయలు విక్రయించే పరిస్థితి ఉన్నది. ఒకవేళ అనుకోకుండా వర్షం వచ్చిన, వ్యాపారస్తులు, అమ్మకం దారులు, కొనుగోలుదారులు అందరూ ఇబ్బంది పడాల్సిన పరిస్థితి దాపురించింది. సంతలో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొందని మహిళలు పేర్కొంటున్నారు. ప్రస్తుతం గ్రామ సర్పంచుల కాల పరిమితి ముగిసింది. ప్రస్తుతం గ్రామ పంచాయతీ పరిపాలన ప్రత్యేక అధికారి ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల తర్వాతనైనా దీని నిర్మాణానికి అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని ప్రజలు, వ్యాపారస్తులు కోరుతున్నారు.

వేసవి సెలవులను.. సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీయూపీఎస్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి



ఊట్కూర్ : వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియం చేసుకోవాలని నిల్‌గుర్తి గ్రామ ఎంపీ యూపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి అన్నారు. ఈ విద్యా సంవత్సరం చివరి రోజు సందర్భంగా మండల పరిధిలోని నిడుగుర్తి గ్రామ ఎంపీ యూపీఎస్ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థులకు ప్రగతి నివేదికలు ఇవ్వడం జరిగింది. అలాగే వేసవి సెలవులను ఏ విధంగా సమర్థవంతంగా ఉపయోగించుకోవాన్నారు. అందుకు తల్లిదండ్రులు నిర్వహించాల్సిన పాత్ర ఎంటి అనే విషయాలపై చర్చించారు. అలాగే విద్యార్థులు వేసవి సెలవు లలో అభ్యసన స్థాయిలు తగ్గకుండా ఉండేందుకు వీలుగా ఉపాధ్యాయ బృందం సొంతంగా తయారు చేసిన అభ్యసన పాత్రలను విద్యార్థులకు అందించారు. వీటిని ప్రతి విద్యార్థి తప్పనిసరిగా రోజు ఒక పేజీ రాసే విధంగా చూడాలని ప్రధానోపాధ్యాయులు సూచించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డితో పాటు ఉపాధ్యాయులు పద్మ, సునీత, వెంకటప్ప, సుజాత, సలాం, లియాకత్, శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు.

సమర్థవంతమైన నాయకుడిని గెలిపించండి : కేటీఆర్

ఉండవల్లి : నాగర్కర్నూల్ పార్లమెంటు ఎన్నికల్లో సమర్థవంతమైన నాయకుని ఎన్నుకోవాలని ఐటి మాజీ మంత్రివర్యు కల్లుకుంట తారక రామారావు అన్నారు. మంగళవారం అల్లంపూర్ చౌరస్తాలోని వీజీఆర్ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉమ్మడి మహబూబ్నగర్ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి స్థానిక ఎమ్మెల్యే విజయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. గెలిచిన వెంటనే రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు ఆగస్టు 15 అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే గెలిచిన వెంటనే హామీ అమలు చేస్తానని ఎన్నికల ముందు ప్రమాణం చేసిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీలోని నాయకులలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్ని రంగాల్లోని నైపుణ్యత గల వ్యక్తి అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు నాడిని ఢిల్లీలో గొంతు విప్పడానికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సమర్థుడని అటువంటి నాయకుడు ఉంటే నాగర్ కర్నూల్‌లో అల్లంపూర్ సమస్యలు పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ని పార్లమెంటు పంపించే బాధ్యత మీపై ఉందన్నారు. ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి ,ఎమ్మెల్సీ చల్ల వెంకట్రాంరెడ్డి స్థానిక ఎమ్మెల్యే విజయ్ కృషి ఫలితంగా నడిగడ్డ ప్రాంతంలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. 10 సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రానికి బీజేపీ చేసిందేమీ లేదని విమర్శించారు. ఈ మధ్యకాలంలో ప్రధానమంత్రి మోడీ జైశ్రీరామ్ అనే పదాన్ని వాడుతున్నాడని శ్రీరామ్ అందరికీ దేవుడని దేవుళ్ళని అడ్డుపెట్టుకొని ఓట్లు అడగడం సిగ్గుచేటని వారు పేర్కొన్నారు.2014లో మోడీ ప్రజల నుంచి జనదన ఖాతాలను ఓపెన్ చేయించి వారి ఖాతాలో 10 లక్షల సొమ్ములు నేరుగా ఏస్తానని హామీ ఇచ్చారని అది అమలు చేయకపోవడం జనాల మోసగించారని తెలిపారు. మా చెల్లెలు కవితను కావాలని అరెస్ట్ చేసి అడ్డు తగిలాడని పేర్కొన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో 10 స్థానాలు గెలిపిస్తే రాష్ట్ర పరిస్థితులు తార్మారవుతాయని జోష్యం చెప్పారు. ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ నాగర్కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర నాయకుల దిక్సూచిగా నడుచుకొని అభివృద్ధి కోసం పాటుపడతానన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపిస్తే మీ గొంతు గా పార్లమెంటులో వినిపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు,ఆయా మండలాల్లోని ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.



అలంపూర్ ఆలయాలను దర్శించుకున్న కేటీఆర్



అలంపూర్ : జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలను మంగళవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దర్శించుకున్నారు. వీరితో పాటు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్ల వెంకటరామిరెడ్డి ఉన్నారు. వీరికి ఆలయా కార్యనిర్వాహణాధికారి పురేందర్ కుమార్, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేయించారు.

భార్యను చంపిన భర్తకు పదేళ్ల జైలు శిక్ష, రూ. 20 వేల జరిమానా



నారాయణపేటటౌన్ : భార్యను చంపిన భర్తకు 10 సంవత్సరాల జైలు శిక్ష, రూ.20 వేల జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ మంగళవారం తీర్పు వెల్లడించినట్లు ఎస్పీ యోగేష్ గౌతం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేసుకు సంబంధించిన వివరాలు 6-11-2015 రోజు మేకల సురేఖ భర్త పేరు మేకల రాజు (19) కులము బోయ, వృత్తి కూలీ పనులు చేస్తూ జీవనం సాగించేవారు. కొత్తపల్లి గ్రామం, నర్వ మండలంకు చెందిన వీరికి 12-03-2015 రోజున వివాహం జరిగినది. భార్య మేకల సురేఖపై అనుమానంతో మేకల రాజు 05-11-2015 రాత్రి సమయంలో నిద్రిస్తుండగా కిరోసిన్ పోసి నిప్పంటించినట్లు సురేఖ తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్నగర్ ఆసుపత్రి యందు కాలిన గాయాలతో అడ్మిట్ అయ్యారు. ఈ విషయమై అప్పటి నర్వ ఎస్ఐ నర్సింహులు మహబూబ్‌నగర్ ప్రధాన ఆసుపత్రికి వెళ్లి కాలిన గాయాలతో ఉన్న మేకల సురేఖను విచారణ చేయగా తనకు మేకల రాజుతో తండ్రి పేరు బాలప్ప చిన్న పొర్ల గ్రామం ఉట్కూర్ మండలంతో 12.3.2015 న వివాహం జరిగినదని మగ పిల్లలు లేనందున తన భర్తను ఇల్లరికం తెచ్చుకున్నారని, తన భర్తకు తన పైన అనుమానం ఉన్నదని తేదీ 5-11-2015 రోజు ఉదయం 9 గంటలకు నాగిరెడ్డిపల్లి గ్రామంలో వరి చేను కోయడానికి పోయి తిరిగి సాయంత్రం 5 గంటలకు ఇంటికి వచ్చి వంట చేసి రాత్రి ఇంట్లో 8 గంటలకు భర్తకు భోజనం వడ్డించగా తినలేదు. తను భోజనం చేసి రాత్రి 8:30 గంటలకు తన భర్త తనూ పడక గదిలో పడుకోగా పడక గదిలో తన భర్త తనను చంపేస్తానని పలుమార్లు బెదిరించినట్లు తెలిపారు. తనకు నిద్ర పట్టేలోపు పడకగదిలో మంచం వద్ద గల కిరోసిన్ డబ్బా తీసుకొని నన్ను చంపాలని ఉద్దేశంతో ఒంటిపై కిరోసిన్ పోసి నిప్పు అంటించడంతో శరీరానికి మంటలు అంటు కున్నాయి. వెంటనే లేచి అరుస్తూ పరిగెత్తి కొంటూ తలుపులు తె ర్చుకొని బయటకు రాగా వారి పెదనాన్న కొడుకులు మంటలు ఆర్పారని, ఆమె తెలిపిన ప్రకారం అప్పటి ఎస్ఐ నర్సింలు కేసు రిజిస్టర్ చేసి పరిశోధన ప్రారంభించగా ప్రభుత్వాసుపత్రి యందు 45 రోజులు చికిత్స పొంది కోలుకోలేక చనిపోయింది. ఇట్టి కేసు తదుపరి విచారణ పీ.వెంక టేశ్వర్లు , సర్కిల్ ఇన్స్పెక్టర్ అలంపూర్ ప్రస్తుతం డీఎస్పీ మహబూబ్‌నగర్ శవపంచనామ జరిపారు. విచారణను ప్రభాకర్ రెడ్డి సీఐ ఆత్మకూర్ ప్రస్తుతం డిటిసి అంబర్ పేట హైదరాబాద్ పరిశోధన చేసి నేరస్తునికి వ్యతిరేకంగా 22 మంది సాక్షులను సేకరించి చార్జిషీట్ వేయగా మురళీకృష్ణ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మహబూబ్‌నగర్ ఇన్చార్జ్ పిడిజే కోర్టు నారాయణపేట ,ఆకుల బాలప్ప పబ్లిక్ ప్రాసిక్యూటర్ నారాయణపేట14 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి వాదనలు వినిపించారు. ఈ కేసులో రాజేందర్ రెడ్డి సీఐ మరికల్ , నర్వ ఎస్సై కుర్మయ్య సాక్షుల విషయంలో సమయానుకూలంగా ఆజ్ఞలు ఇవ్వగా వేణుగోపాల్ కోర్టు డ్యూటీ ఆఫీసర్ , జీ. హనుమంతు హెచ్ జి సాక్షులను కోర్టులైజన్ ఆఫీసర్ బాలకృష్ణ ఏఎస్ఐ ద్వారా కోర్టులో హాజరు పరిచారు. నేర నిరూపణ అయినందున నేరస్తుడికి మంగళవారం శిక్ష ఖరారు చేసినట్లు ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. ఈ కేసులో బాగా పనిచేసిన పోలీస్ అధికారులు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్లను, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ఎస్పీ అభినందించారు. త్వరలో రివార్డ్ అందించనున్నట్లు ఎస్పీ తెలిపారు.

పాలిటెక్నిక్ డిప్లమో కోర్సుల్లో ప్రవేశాలకు..

దరఖాస్తుల ఆహ్వానం

జోగులాంబ గద్వాల : హైదరాబాదులోని దుర్గాబాయి దేశముఖ ప్రభుత్వ మహిళా సాంకేతిక శిక్షణ సంస్థలో 2024-2025 విద్యా సంవత్సరానికి మూడేళ్ల పాలిటెక్నిక్ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాలకు అర్హులైన బాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి సుధారాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిప్లొమా ఇన్ సివిల్ ఇంజనీర్ (డీసీఈ), డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (డీఈఈఈ), డిప్లొమా ఇన్ కంప్యూ టర్ ఇంజనీరింగ్ (డీ సీఎంఈ), డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (డీఈసీఈ) కోర్సులలో 60 సీట్లు చొప్పున విద్యార్థినులకు కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. తల్లిదండ్రులు కోల్పోయిన, తల్లి లేదా తండ్రి చనిపోయిన అనాధ బాలికలతో పాటు నిరుపేద విద్యార్థినిలు, అక్రమ రవాణా బాధిత బాలికలు తమ విద్యార్హతలతో కూడిన ధ్రవపత్రాలను దరఖాస్తుకు జతపరచాల్సి ఉంటుందని తెలిపారు. వీరు పాలిటెక్నిక్ అర్హత ప్రవేశ పరీక్ష రాయకున్నా కనీసం పదవ తరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలన్నారు. దివ్యాం గులకు మూడు శాతం సీట్లు కేటాయిస్తారని, అనాథ బాలికలకు కులం, ఆదా య ధ్రువపత్రాలు అవసరం లేదన్నారు. పేరెంట్స్ మరణ ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. గద్వాలలోని రెండవ రైల్వే గేట్ శివాలయం రహదారిలో ఉన్న బాల రక్షాభవన్‌లో దరఖాస్తు ఫారాలు లభిస్తా యని, దరఖాస్తుకు అవసరమైన ధ్రువ పత్రాలు జత చేసి మే రెండవ తేదీలోగా కార్యాలయంలో సమర్పించాలని కోరారు. ఎంపికైన విద్యార్థినులకు మూడేళ్ల పాటు ఉచితవిద్యతో పాటువసతి సౌకర్యం కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి



ధరూర్ : మండల కేంద్రంలో హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా హనుమాన్ శోభా యాత్రలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ పాల్గొని ఆంజనే యస్వామి ఆశీస్సులు మన అందరి పై ఉండాలని వేడుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, ధరూర్ మండల నాయకులు అడవి ఆంజనేయులు, మల్దకల్ కృష్ణ, వెంకటేష్ , ఆంజనేయులు, రాము, రంగన్న, పెద్ద నరసింహులు, చిన్న నరసింహులు, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు , నాయకులు నాగరాజు , అంజి, భంగి పరుష, భూపతి నాయుడు, బలిజ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి : డీఆర్డీఓ



ఉండవల్లి : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేసే కూలీలు ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని గద్వాల జిల్లా డీఆర్డీఓ నరసింహారావు అన్నారు. మంగళవారం ఉండవల్లి మండలకేంద్రంలో ఉపాధి పనులను పరిశీలించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలు ఎండ తీవ్రతను బట్టి ఉదయం, సాయంత్రం పనులు చేసుకోవాలని సూచించారు . కుటుంబానికి వంద రోజులు చొప్పున సంవత్సరానికి అవసరం ఉన్నప్పుడల్లా పనులు కల్పిస్తామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు.. రోజువారి కూలి రూ. 300ల చొప్పున ప్రతి కూలీకి అందించడం జరుగుతుందని, కొలతలు బట్టి సొమ్ము వస్తుందని తెలిపారు. కూలీలకు అవసరాలు సౌకర్యాలు కల్పించాలని మండల స్థాయి అధికా రులను ఆదేశించారు. పనులు దగ్గర ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఎండీ జవార్, ఫీల్డ్ అసిస్టెంట్లు , పంచాయతీ కార్యదర్శి , కూలీలు పాల్గొన్నారు.

కూలీల సమస్యలను పరిష్కరించాలి : వ్యకాస

ఉపాధి హామీలో పనిచేసే కూలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపల్లి దేవదాసు అన్నారు. మంగళవారం మండలంలోని కూలీలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కూలీలకు వెంటనే డబ్బులు చెల్లించాలని పనుల దగ్గర వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కూలీలకు గిట్టుబాటు కూలి పడే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో కూలీలతో ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, రాజు , మద్దిలేటి, కూలీలు పాల్గొన్నారు.

వేసవి సెలవులను వృధా చేసుకోవద్దు : హెచ్ఎం



నర్వ: నేటి నుంచి విద్యార్థులకు ప్రభుత్వం వేసవి సెలవులను ప్రకటించడం జరిగింది. విద్యార్థులు వేసవి సెలవులను వృధా చేసుకోకుండా ఏదైనా కంప్యూటర్, టెక్నికల్ కోర్సులను నేర్చుకోవడంతోపాటు పై చదువులపై దృష్టి పెట్టేలా చూడాలని నర్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏం మల్లేష్ సూచించారు. మంగళవారం పాఠశాలకు చివరివర్కింగ్ డే కావడంతో తల్లిదండ్రుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం అంతటా పాఠశాలలో నిర్వహించిన వెలుగు, ఎఫ్ ఎల్ ఎన్ ,జాలీ ఫోనిక్స్ లాంటి భోధనాభ్యాసన కార్యక్రమాల అమలు తీరు,మౌళిక వసతుల కల్పనలో భాగంగా మన ఊరు-మన బడి కార్యక్రమంలో చేపట్టిన అభివృద్ధి పనులు, విద్యార్థుల ప్రగతి తదితర అంశాలను చర్చించారు. విద్యార్థులు జాలీ ఫోనిక్స్ ద్వారా నేర్చుకున్న ఆంగ్ల భాషా సామర్థ్యాలను, నైపుణ్యాలను తల్లిదండ్రుల ముందు ప్రదర్శించటం జరిగింది. విద్యార్థుల ప్రగతిని చూసి తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు. వచ్చే విద్యా సంవత్సరం చేపట్టే బడిబాట కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాఠశాలలో చేరేలా తమవంతు సహకారాన్ని అందిస్తామని తల్లిదండ్రులు తెలిపారు. వేసవి సెలవులలో విద్యార్థులకు ఆడుకోవటానికి తగినంత సమయం కేటాయించటం, తేలికైన పనులు చేయటం, వార్తా పత్రికలను చదవటం, కథల పుస్తకాలను చదవటం తదితర వాటిలో ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థుల ప్రగతికి సంబంధించిన ఆన్లైన్ ప్రగతి పత్రాలను తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్.ఎం.సీ చైర్మన్ అయ్యన్న ఉపాధ్యాయులు లక్ష్మన్న, రాజేష్, నాగలక్ష్మి, హరిశంకర్, స్వప్న, తల్లిదండ్రులు బండి అయ్యన్న, ఖాజా పటేల్, మహబూబ్, విష్ణు, కురుమూర్తి, రాజు, నర్సిములు, నజీర్, బాబు,రేణుక, మహేశ్వరి, లక్ష్మీ, సంధ్య పాల్గొన్నారు.

నేటినుంచి పాఠశాలలకు సెలవులు : ఎంఈఓ

ఇన్నాళ్లు పుస్తకాలతో కుస్తీ పట్టిన విద్యార్థులు బడికి బై బై పలికారు. పెరుగుతున్న ఎండల నేపథ్యంలో ప్రభుత్వం బుధవారం నుంచి వేసవి సెలవులను ప్రకటించింది. దీంతో 2023-24 విద్యా సంవత్సరం నేటితో ముగిసింది. జూన్ 11 వరకు పాఠశాలలకు ప్రభుత్వం సెలవులను ప్రకటించగా జూన్ 12న పాఠశాలలు పున ప్రారంభం కానున్నాయి. సంవత్సరం నుంచి ప్రతిరోజు పాఠశాలలకు వెళ్లి చదువుకునే విద్యార్థులు ప్రకటించడంతో ఒక్కసారిగా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. విద్యాశాఖ ఆదేశాల మేరకు.. మండలంలోని పాఠశాలల యాజమాన్యాలు సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే చర్యలు తప్పవని ఎంఈఓ తెలిపారు.

పరామర్శ..



ఊట్కూర్ : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అజీమ్ తల్లి అనారోగ్యానికి గురైంది. దీంతో మంగళవారం మక్తల్ నియోజవర్గ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి పరామర్శించారు. ఆరోగ్యం అడిగి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల యువ నాయకులు కొక్కు శంకర్, ఎల్కోటి లక్ష్మీకాంత్‌రెడ్డితో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

మండలంలోని తిప్రస్‌పల్లి గ్రామ మాజీసర్పంచ్ సకీరప్ప, మొగ్దుంపూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ మృతి దేహానికి మక్తల్ నియోజవర్గ శాసనం సభ్యు లు వాకిటి శ్రీహరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

